| కొరింథీ మొదటి పత్రిక16వఅధ్యాయము | | 1st Corinthians 16 |
|---|---|---|
| పరిశుద్ధుల కొరకైన చందా విషయమైతే నేను గలతీయ సంఘములకు నియమించిన ప్రకారము మీరును చేయుడి. | 1 | Now concerning the collection for the saints, as I have given order to the churches of Galatia, even so do ye. |
| నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండా ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది, తనయొద్ద కొంత సొమ్ము నిలువ జేయవలెను. | | Upon the **first day of the week** let every one of you lay by him in store, as God hath prospered him, that there be no gatherings when I come. |
| నేను వచ్చినప్పుడు మీరెవరిని యోగ్యులని ఎంచి పత్రికలిత్తురో, వారి చేత మీ ఉపకారద్రవ్యమును యెరూషలేము నకు పంపుదును. | 3 | And when I come, whomsoever ye shall approve by your letters, them will I send to bring your liberality unto Jerusalem. |
| నేను కూడ వెళ్ళుట యుక్తమైన యెడల వారు నాతో కూడ వత్తురు. | 4 | And if it be meet that I go also, they shall go with me. |
| అయితే మాసిదోనియలో సంచారమునకు వెళ్ళ నుద్దేశించుచున్నాను గనుక మాసిదోనియలో సంచారమునకు వెళ్ళినప్పుడు మీయొద్దకు వచ్చెదను. | 5 | Now I will come unto you, when I shall pass through Macedonia: for I do pass through Macedonia. |
| అప్పుడు మీ యొద్ద కొంత కాలము ఆగవచ్చును, ఒకవేళ శీతకాలమంతయు గడుపుదును. అప్పుడు నేను వెళ్ళెడి స్థలమునకు మీరు నన్ను సాగనంపవచ్చును. | 6 | And it may be that I will abide, yea, and winter with you, that ye may bring me on my journey whithersoever I go. |
| ప్రభువు సెలవైతే మీయొద్ద కొంత కాలముండ నిరీక్షించు చున్నాను గనుక, ఇప్పుడు మార్గములో మిమ్మును చూచుటకు నాకు మనస్సులేదు. | 7 | For I will not see you now by the way; but I trust to tarry a while with you, if the Lord permit. |
| గనుక, పెంతెకోస్తు వరకు ఎఫెసులో నిలిచియుందును. | 8 | But I will tarry at Ephesus until Pentecost. |
| కార్యానుకూలమైన మంచి సమయము నాకు ప్రాప్తించి యున్నది మరియు ఎదిరించువారు అనేకులున్నారు | 9 | For a great door and effectual is opened unto me, and there are many adversaries. |
| తిమోతి వచ్చిన యెడల అతడు మీయొద్ద నిర్భయుడై యుండునట్లు చూచుకొనుడి. నావలెనే అతడు ప్రభువు పని చేయుచున్నాడు. | 10 | Now if Timotheus come, see that he may be with you without fear: for he worketh the work of the Lord, as I also do. |
| గనుక ఎవడైనను అతనిని తృణీకరింప వద్దు. నా యొద్దకు వచ్చుటకు అతనిని సమాధానముతో సాగనంపుడి అతడు సహోదరులతో కూడ వచ్చునని ఎదురు చూచు చున్నాను. | 11 | Let no man therefore despise him: but conduct him forth in peace, that he may come unto me: for I look for him with the brethren. |
| సహోదరుడైన అపొల్లోను గూర్చిన సంగతియేమనగా, అతడీ సహోదరులతో కూడా మీ యొద్దకు వెళ్ళవలెనని నేనతనిని చాల బతిమాలుకొంటిని గాని, ఇప్పుడు వచ్చుటకు అతనికి ఎంత మాత్రమును మనస్సు లేదు, వీలైనప్పుడు అతడు వచ్చును. | 12 | As touching our brother Apollos, I greatly desired him to come unto you with the brethren: but his will was not at all to come at this time; but he will come when he shall have convenient time. |
| మెలకువగా నుండుడి. విశ్వాసమందు నిలకడగా నుండుడి. పౌరుషము గలవారై యుండుడి, బలవంతులై యుండుడి. | 13 | **Watch** ye, stand fast in the faith, quit you like men, be strong. **Matt 24:42, Matt 25:13, Mark 13:33, Luke 21:36** |
| మీరు చేయు కార్యములన్నియు ప్రేమతో చేయుడి. | 14 | Let all your things be done with charity. |
| స్తెఫను ఇంటివారు అకయ యొక్క ప్రథమ ఫలమై యున్నారనియు, వారు పరిశుద్ధులకు పరిచర్య చేయుటకు తమ్మును తాము అప్పగించుకొని యున్నారనియు మీకు తెలియును. కాబట్టి సహోదరులారా, | 15 | I beseech you, brethren, (ye know the house of **Stephanas**, that it is the firstfruits of Achaia, and that they have addicted themselves to the ministry of the saints,) **1st Cor 1:16** |
| అట్టివారికిని పనిలో సహాయము చేయుచు ప్రయాసపడుచు నుండు వారికందరికిని మీరు విధేయులై యుండవలెనని మిమ్మును బతిమాలుకొను చున్నాను. | 16 | That ye submit yourselves unto such, and to every one that helpeth with us, and laboureth. |
| స్తెఫను, ఫొర్మూనాతు అకాయికు అను వారు వచ్చినందున సంతోషించుచున్నాను. | 17 | I am glad of the coming of Stephanas and Fortunatus and Achaicus: for that which was lacking on your part they have supplied. |
| మీరు లేని కొరతను వీరు నాకు తీర్చి నా ఆత్మకును మీ ఆత్మకును సుఖము కలుగజేసిరి గనుక అట్టి వారిని సన్మానించుడి. | 18 | For they have refreshed my spirit and your's: therefore acknowledge ye them that are such. |
| ఆసియలోని సంఘముల వారు మీకు వందనములు చెప్పు చున్నారు.అకుల ప్రిస్కిల్ల | 19 | The churches of Asia salute you. Aquila and Priscilla salute you much in the Lord, with the church that is in |

| | | |
|---|---|---|
| అనువారును,వారి ఇంటనున్న సంఘమును, ప్రభువునందు మీకు అనేక వందనములు చెప్పుచున్నారు. | | their house. |
| సహోదరులందరుమీకు వందనములు చెప్పుచున్నారు. పవిత్రమైన ముద్దు పెట్టుకొని మీరు ఒకరికి ఒకరు వందనములు చేసుకొనుడి. | 20 | All the brethren greet you. Greet ye one another with an holy **kiss**. **Gen 29:11, Gen 33:4, Gen 45:15, 2nd Cor 13:12, 1st Peter 5:14** |
| పౌలను నేను నా చేతితోనే వందన వచనము వ్రాయు చున్నాను. | 21 | The salutation of me Paul with mine own hand. |
| ఎవడైను ప్రభువును ప్రేమింపకుంటే వాడు శపింపబడును గాక ప్రభువు వచ్చుచున్నాడు. ప్రభువైన | | If any man love not the Lord Jesus Christ, let him be **Anathema Maranatha**. |
| యేసుక్రీస్తు కృప మీకు తోడైయుండును గాక. | 23 | The grace of our Lord Jesus Christ be with you. |
| క్రీస్తుయేసు నందలి నా ప్రేమ మీ అందరితో ఉండును గాక. ఆమేన్. | 24 | My love be with you all in Christ Jesus. Amen. |